ముఖ్యమంత్రి కార్యాలయము

తెలంగాణ ప్రభుత్వం

పత్రికా ప్రకటన-5 27, అక్టోబరు, 2014

ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు బోయినపల్లి వెంకట రామారావు అంత్యక్రియలను అధికారికంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. రేపు కరీంనగర్ ఎల్.ఎమ్.డి. దగ్గర నిర్వహించే అంత్యక్రియలకు అధికారిక ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు అధికారులను ఆదేశించారు. ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడైన వెంకట రామారావు రాష్ట్ర స్వాతంత్ర్య సమరయోధుల సంఘం అధ్యక్షుడుగా కొనసాగుతున్నారు. స్వాతంత్ర్య సమరయోధుల సెలెక్ట్ కమిటీ అధ్యక్షుడిగా, సర్వోదయ అధ్యక్షుడిగా కూడా సేవలందిస్తున్నారు. గ్రంథాలయ ఉద్యమంలోనూ, సామాజిక సేవా కార్యక్రమాల్లో పాలు పంచుకున్న వెంకటరామారావు మృతిపట్ల కేసిఆర్ సంతాపం తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

---

సిపిఆర్ఓ టు సిఎం.